నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, ఆదివారం 25 ఫిబ్రవరి 2024 | MAHABUBNAGAR NARAYANPET

# నేడు కందనూలుకు కేటీఆర్ రాక

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకకు ఏర్పాట్లు
- పార్లమెంట్‌ఎన్ని కల్లో గెలుపే లక్ష్యంగా..
- నాగర్‌కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గాల్లోసమీ క్షలు
- టికెట్ల కోసం హస్తం పార్టీలో గలాట
- కాంగ్రెస్‌ప్రభు త్వంపైపెరు గుతున్నవ్య తిరేకత
- సిట్టింగ్ స్థానంకైవ సానికిగు లాబీ వ్యూహం
- పార్టీ శ్రేణుల్లోపెరు గుతోన్న జోష్



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేసేందుకు, నాయకులు, కార్యకర్తల్లో జోష్ నింపేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా అచ్చంపేట, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సమీక్షా సమావేశాల్లో కేటీఆర్ పాల్గొని కార్యకర్తలనుకా ర్యోన్ముఖులను చేయనున్నారు.

***నేడు సమీక్షా సమావేశాలు..***

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గులాబీ పార్టీ కదులుతున్నది. వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశంతో పార్లమెంట్ స్థానాలను గెలిపించేందుకు కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఓ దఫా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు పూర్తి చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో సన్నద్ధం చేసేందుకు నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల ఆధ్వర్యంలో అచ్చంపేటలో, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ సమావేశాలకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచేలా వ్యూహాలు చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో ప్రస్తుతం పి.రాములు సిట్టింగ్ ఎంపీగా బీఆర్ఎస్ తరపున కొనసాగుతున్నారు. ఈ క్రమంలో మరోసారి నాగర్‌కర్నూల్ స్థానాన్నికైవసం చే సుకునేలా పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.

***కాంగ్రెస్‌పై సన్నగిల్లుతున్న నమ్మకం..***

అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పై ప్రజల్లో ఇప్పటికే చాలా వరకు విశ్వాసం సన్నగిల్లింది. పదేండ్లపాటు పాలించిన బీఆర్ఎస్ నాయకత్వం, పాలనను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. దీనికితోడు ఇప్పటికే కాంగ్రెస్‌లో టికెట్ల కుమ్ములాట మొదలైంది. కాంగ్రెస్‌లో ఆశావహుల సంఖ్య చాంతాడంత ఉన్నది. పాతికమందికిపైగా టికెట్లను ఆశిస్తున్నారు. మల్లురవి, సంపత్‌కుమార్, మందా జగన్నాథ్, తదితరుల మధ్య టికెట్ల పంచాయితీ కాంగ్రెస్ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నది. టికెట్ కోసం మల్లురవి ఏకంగా ప్రభుత్వ విప్ పదవికి రాజీనామా చేయడం గమనార్హం. ఇక బీజేపీలో అభ్యర్థులే కరువయ్యారు. ఇంతకు ముందు పోటీ చేసిన బంగారు శృతి ఒక్కరే అడపాదడపా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో అదే నమ్మకం కొనసాగుతున్నది. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో క్రమశిక్షణతో పార్టీ సూచించిన అభ్యర్థి బరిలో ఉండనున్నట్లుగా తెలుస్తోంది. ఇది పార్టీ కార్యకర్తలకు గందరగోళానికి తావు లేకుండా చేయనున్నది. పార్లమెంటరీ పరిధిలో ఆయా పార్టీలు, ఇతర సంస్థలు చేపట్టిన సర్వేల్లోనూ బీఆర్ఎస్ బలంగానే ఉండి, గెలుస్తుందని తేలుతున్నది. ఇది పార్టీకి ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని తె లియజేస్తున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ భారీ ఓట్లను కారు పార్టీ సాధించిం ది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని తీసుకురానున్నాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే మర్రి ఆధ్వర్యంలో జరిగే సమావేశాలకు నియోజకవర్గాల్లోని ముఖ్య నాయకులు,కా ర్యకర్తలు హాజరు కానున్నారు.



ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాట్లనుప రిశీలిస్తున్న గువ్వల బాలరాజు

## 'గులాబీ దండు' తరలిరావాలి

- నేడు నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం
- హాజరుకానున్నబీఆ ర్ఎస్ వర్కింగ్‌ప్రెసి డెంట్‌కేటీ ఆర్
- బీఆర్ఎస్‌జి ల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

అచ్చంపేట, ఫిబ్రవరి 24 : అచ్చంపేటలో ఆదివారం ఉదయం 10 గంటలకు అచ్చంపేట నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరుగనున్నది. పట్టణంలోని బీకే ప్యాలెస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సమావేశానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరుకానున్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శనివారం ఫంక్షన్‌హాల్‌ను పరిశీలించి ముఖ్య నాయకులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని వంగూరు, చారకొండ, ఉప్పునుంతల, అచ్చంపేట, బల్మూర్, అమ్రాబాద్, పదర, లింగాల మండలాల నుంచి బీఆర్ఎస్ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని కోరారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ కాంగ్రెస్ విధివిధానాలను ఎండగడుతూ, హామీలను అమలు చేసేలా ఒత్తిడి పెంచడం, ప్రజలతో కలిసి పోరాటాలు చేసేందుకు మాజీ మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారని గువ్వల తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించడంతోపాటు కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపేందుకు నియోజకవర్గస్థాయి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సమావేశానికి పార్టీశ్రేణులు సకాలంలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.



ఏర్పాట్లనుప రిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

## కార్యకర్తలు భారీగా తరలిరావాలి

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 24 : నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పార్లమెంటరీ బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహించే సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరు కానున్నారు. ఈ మేరకు శనివారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సన్నాహక సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సమావేశం ద్వారా నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్తం చేయనున్నారు. నియోజకవర్గంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని మర్రి జనార్దన్‌రెడ్డి కోరారు.



కొండ పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన బస్సులో ఎక్కుతున్న భక్తులు



# కొండంత జనం

- భక్తులతో కిక్కిరిసిన మన్యంకొండ
- గోవింద నామస్మరణతో మార్మోగిన క్షేత్రం
- దాసంగాలు పెట్టి మొక్కులు తీర్చుకున్న భక్తులు
- తలనీలాల సమర్పణ, కోలాహలంగా జాతర


పాలమూరు, ఫిబ్రవరి 24 : ఏడుకొండల వాడా వెంకటరమణా గోవిందా.. గోవింద అంటూ భక్తుల నామస్మరణతో మన్యంకొండ గిరులు మార్మోగాయి. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి తలనీలాలు సమర్పించి కోనేరులో స్నానం ఆచరించి భక్తిశ్రద్ధలతో దాసంగాలు పెట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్ అభిషేకం, విశేష అలంకరణ చేపట్టారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని నిర్వాహకులు విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. ప్రధాన ఘట్టమైన రథోత్సవం (తేరు) సందర్భంగా ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు ఎద్దులబండ్లపై భారీగా తరలివస్తున్నారు. కొండ కింద ముఖద్వారం వద్ద జాతర దుకాణాలు వెలియడంతో చిన్నారులు, పెద్దలు వివిధ రకాలు వస్తువులు, తినుబండారాలను కొనుగోలు చేస్తున్నారు. భక్తులు వేల సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం సరికొత్త శోభను సంతరించుకున్నది. భక్తులకు వేంకటేశ్వర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరాజు, పర్యవేక్షకులు నిత్యానందచారి తదితరులు పాల్గొన్నారు.

***మన్యంకొండకు ప్రత్యేక బస్సులు..***

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 24 : మన్యంకొండ జాతర సందర్భంగా ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఆర్ఎం శ్రీదేవి తెలిపారు. శనివారం జాతరలో ప్రత్యేక బస్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్టాండ్ నుంచి కొండపైకి వెళ్లేందుకు మినీ పల్లెవెలుగు బస్సులు నడుపుతున్నామన్నారు. ఆమె వెంట డీఎం సుజాత ఉన్నారు.

***రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సేవలు..***

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు అందించడంతో పాటు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, ఎన్టీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, యూత్ కోర్డినేటర్ రాజేశ్వరి, రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ బాబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న రెడ్‌క్రాస్ వలంటీర్లు

దాసంగాలు సిద్ధం చేస్తున్న భక్తులు

మన్యంకొండ కింద ఏర్పాటు చేసిన గుడారాలు



రథంపై కొలువుదీరిన స్వామి వారి ఉత్సవ విగ్రహం

## రమణీయం.. రథోత్సవం

- కనుల పండువగా లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు
- భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవ
- భారీగా తరలివచ్చిన భక్తులు

పాలమూరు, ఫిబ్రవరి 24 : మహబూబ్‌నగర్ పట్టణంలోని సింహగిరి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం సుప్రభాత సేవ, స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు చేశారు. మధ్యాహ్నం వేద మంత్రోచ్చారణల మధ్య పల్లకీసేవ నిర్వహించారు. సాయంత్రం వందలాది మంది భక్తుల మధ్య రథోత్సవం కనుల పండువగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తేరును వీధుల మీదుగా లాగారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్, ఆలయ ధర్మకర్త చంద్రమౌళి, ఈవో రంగాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



మాఢ వీధిలో తేరును లాగుతున్నభ క్తులు



రథాన్ని లాగి వేడుకలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

## జములమ్మ ఆశీస్సులు ఉండాలి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు
- కనుల పండువగా రథోత్సవం

ఉండవెల్లి, ఫిబ్రవరి 24 : జములమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మండలంలోని కంచుపాడులో పౌర్ణమిని పురస్కరించుకొని జములమ్మ అమ్మవారి రథోత్సవాన్ని శనివారం కనులపండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై భక్తులతో కలిసి రథాన్ని లాగారు. పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచుపాడులోని జములమ్మ అమ్మవారు ఎంతో మహిమగలవారన్నారు. నడిగడ్డ ప్రజలు ఏ శుభకార్యం తలపెట్టినా అమ్మవారికి ప్రథమ పూజ చేయడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. వేడుకలను తిలకించేందుకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నాలుగు నెలలపాటు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, చలువ పందిళ్లు, ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## కృష్ణాజలాలతో కలశాల ఊరేగింపు

- జములమ్మ ఆలయంలో పౌర్ణమి వేడుకలు
- పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండ్ల దంపతులు

గద్వాల రూరల్, ఫిబ్రవరి 24 : నడిగడ్డ ఇలవేల్పు జములమ్మ అమ్మవారికి శనివారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున కృష్ణానది నుంచి 108 కలశాలతో కృష్ణాజలాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి అభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జ్యోతి దంపతులు అందించిన పట్టువస్త్రాలను అర్చకులు అలంకరించారు. అనంతరం అమ్మవారికి ఎమ్మెల్యే దంపతులు పూజలు చేశారు. అర్చకులు వీరిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా జెడ్పీ చైర్‌పర్సన్ సరిత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్‌పర్సన్ గాయత్రీ, ఈవో పురేందర్‌కుమార్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.





గద్వాల జములమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల దంపతులు, అమ్మవారి ఆలయంలో భక్తుల సందడి

## వన్యప్రాణులను వేటాడిన నలుగురిపై కేసు నమోదు

- అదుపులో ముగ్గురు, ఒకరు పరారీ
- మద్దిమడుగురే ంజ్ ఆఫీసర్ ఆదిత్య

అమ్రాబాద్, ఫిబ్రవరి 24 : అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్) పరిధిలో వన్యప్రాణులను వేటాడిన నలుగురిపై కేసు నమోదైంది. మద్దిమడుగు రేంజ్ ఆఫీసర్ ఆదిత్య కథనం మేరకు.. ఏటీఆర్‌లోని మద్దిమడుగు రేంజ్ పందిగుండం సెక్షన్ ఉమ్మన్‌పెంట డబ్ల్యూ బీట్‌లో ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరాలను డాటా చెకింగ్‌లో భాగంగా పరిశీలిస్తుండగా వన్యప్రాణులను వేటాడిన ఫొటోలు లభించాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించగా మనుబోతును వేటాడి చంపి తీసుకెళ్తున్నట్లు గమనించారు. ఈ క్రమంలో మద్దిమడుగు గ్రామానికి చెందిన దాసరి లాలూ, దాసరి శ్రీను, జెల్లి కృష్ణ, కాషమోని రామాంజీలపై వన్యప్రాణి సంరక్షణ 1972 ప్రకారం కేసు నమోదు చేశారు. వారిలో ముగ్గురిని అదుపులోకి తీసుకోగా.. రామాంజీ పరారీలో ఉన్నాడు. లాలూ పేపర్ పిక్కర్‌గా, శ్రీను ఎనిమల్ ట్రాకర్‌గా అటవీశాఖలో టెంపరరీ ఉద్యోగులుగా పనిచేస్తుండగా.. విధుల నుంచి తొలగించినట్లు ఆదిత్య తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది కాశన్న, మతీన్, భగ్న, ముజీబ్‌ఘోరి, జితేందర్, వంశీ పాల్గొన్నారు.